


TGTEL/25/A31
నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ జిల్లాలు

# 10 రోజులుగా వరుస కథనాలు... అయినా స్పందించని అధికారులు..!




## ‘ది నానో’ జూనియర్ కాలేజీ వ్యవహారంలో

### మౌనం వెనుక మర్మమేంటి..?

### -తనిఖీలు లేవు... చర్యలు లేవు... అధికారుల తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

### -జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్

రంగారెడ్డి/బడంగ్‌పేట్, నేటి దిక్సూచి:బడంగ్‌పేట్ సర్కిల్



పరిధిలోని ‘ది నానో’ జూనియర్ కాలేజీపై గత పది రోజులుగా వరుస కథనాలు వెలువడుతున్నప్పటికీ, ఇప్పటి వరకు సంబంధిత శాఖల అధికారులు స్పందించకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కళాశాల గుర్తింపు, భవన




అనుమతులు, అగ్నిమాపక భద్రత వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తినా, అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు గానీ, అధికారికంగా వివరణ ఇచ్చినట్లు గానీ సమాచారం లేకపోవడంపై విద్యార్థి సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.‘పది రోజులుగా వరుస కథనాలు వస్తున్నా




అధికారులు ఎందుకు స్పందించడం లేదు? నిబంధనలు ఉల్లంఘించలేదంటే వెంటనే తనిఖీలు చేసి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. ఒకవేళ ఉల్లంఘనలు జరిగి ఉంటే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి” అని విద్యార్థి













సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల మౌనం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత కూడా అధికారులదేనని వారు పేర్కొన్నారు. విచారణను పారదర్శకంగా నిర్వహించి నివేదికను బహిర్గతం చేయాలని కోరుతున్నారు.ఇంటర్మీడియట్ శాఖ నుంచి స్పందన లేకపోతే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నేరుగా జోక్యం చేసుకుని ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి, వాస్తవాలను వెలికితీయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.